www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -108 గురువారం 27 జూన్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545



# ఓంబిర్లా దే స్పీకర్ పీఠం



- ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై గెలుపు
- మూజువాణి ఓటుతో విజయం
- ఓటింగ్‌కు పట్టుపట్టని విపక్షం
- 18వ సభాపతిగా ఓం బిర్లా బాధ్యతలు
- ప్రధాని మోదీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అభినందనలు
- రెండోసారి బాధ్యతల్లో 6వ స్పీకర్‌గా చరిత్ర
- పోటీలో గెలిచిన తొలి స్పీకర్‌గా రికార్డు

న్యూఢిల్లీ,ప్రజావినికిడి

లోక్ సభ స్పీకర్ పదవికి జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి ఓం బిర్లా గెలుపొందారు. 18వ లోక్ సభ స్పీకర్ గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. మూజువాణీ ఓటుతో ఆయన గెలుపొందినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎర్యాదపూర్వకంగా ఓం బిర్లాను స్పీకర్ చైర్ వరకు తోడ్కొని వెళ్లారు. స్పీకర్ చైర్ లో కూర్చుని వరుసగా రెండోసారి ఆయన బాధ్యతలు చేపట్టారు.రాజస్థాన్ లోని కోటా లోక్ సభ నియోజకవర్గం నుంచి ఓం బిర్లా ఎంపీగా ఎన్నికయ్యారు. వరుసగా అక్కడి నుంచే మూడోసారి గెలిచి సభలో అడుగుపెట్టారు. 17వ లోక్ సభ స్పీకర్ గా సేవలందించారు. కాగా, డిప్యూటీ స్పీకర్ లేకుండా ఐదేళ్ల పాటు పనిచేసిన స్పీకర్ గా ఓం బిర్లా రికార్డులకెక్కారు. గత ప్రభుత్వంలో ఎన్డీఏ కూటమి డిప్యూటీ స్పీకర్ ను ఎన్నుకోలేదనే విషయం తెలిసిందే. మరోవైపు, స్పీకర్ గా ఎన్నికైన ఓం బిర్లాకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపక్ష నేత రాహుల్ సహా సభ్యులంతా ఆయనకు అభినందనలు తెలిపారు.

## శాంతించిన జీవన్‌రెడ్డి



ప్రజావినికిడి హైదరాబాద్ :

ఎంఎల్‌సి జీవన్ రెడ్డి ఎట్టకేలకు అలకవీ డారు. ఢిల్లీ పెద్దల బుజ్జగింపులు వల్ల జీవన్ రెడ్డి ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేయాలన్న నిర్ణయం నుండి వెనక్కు తగ్గారు. బుధవారం ఢిల్లీలో ఆయన మాట్లాడారు. పార్టీయే ముఖ్యమని ఆయన స్పష్టం చేశా రు. మారుతు న్న రాజకీయ పరిణామాలు, పరిస్థితుల కారణంగా కొన్ని నిర్ణయాలు తప్పవన్నారు. మొదటినుంచి ఉన్నవారికి ప్రాధాన్యత, గౌరవం ఇస్తామని కెసి వేణుగోపాల్ ఈ సందర్భంగ హామీ ఇచ్చారు.పార్టీలో చేరికలకు డోర్లు తెరి చే ఉన్నాయని దీపాదాస్ మున్షీ అన్నారు.అయినా సీనియర్లకు ప్రాధా న్యం ఇస్తామని ఆమె హామినిచ్చారు. కాంగ్రెస్‌లో బిఆర్‌ఎస్ ఎంఎల్ఎ సం జయ్ చేరికతో అలక బూనిన జీవన్‌రెడ్డి తన ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేయాలని తీసుకున్న నిర్ణయంపై కాం గ్రెస్ అధిష్ఠానం స్పందించింది. ఢిల్లీకి రా వాలని జీవన్‌రెడ్డికి దీపాదాస్ మున్షీ నుంచి పిలుపు వచ్చింది. హైకమాం డ్ ఆదేశాల మేరకు ఆయన దిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ పెద్దల నచ్చ జెప్పడంతో ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి మనసు మార్చుకున్నారు.

## రహదారుల విస్తరణకు సహకరించండి..

- ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా
- ప్రకటించండి
- హైదరాబాద్-విజయవాడ హైవేను ఆరు వరుసలుగా విస్తరించాలి
- ఈ రహదారితో రెండు తెలుగు రాష్ట్రాలకుప్రయోజనం
- జాతీయ రహదారుల పనులు వెంటనే ప్రారంభించండి..
- 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను మంజూరు చేయండి..
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

2లో.



న్యూఢిల్లీ,జూన్ 26, ప్రజావినికిడి

రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించా లని, హైదరాబాద్-విజయవా డ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించా లని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర విషయాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం..

### ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు



2లో.

కోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని కోర్టులో పిటిషన్

ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే

## భవిష్యత్ కార్యాచరణపై కసరత్తు

### గులాబీ పార్టీ ఎంఎల్ఎల వలసల నేపథ్యంలో పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని తొలగించేందుకు స్వ యంగా రంగంలోకి అధినేత కెసిఆర్

ప్రజావినికిడి హైదరాబాద్ :



బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటాన్ని ఆ పార్టీ సీరియస్‌గా పరిగణిస్తోంది. గులాబీ పార్టీ ఎంఎల్ఎల వలసల నేపథ్యంలో పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని తొలగించేందుకు అధినేత కెసిఆర్ స్వ యంగా రంగంలోకి దిగారు. పార్టీని పూర్తి స్థాయి లో పునర్నిర్మించే భవిష్యత్తు కార్యాచరణకు కెసిఆ ర్ త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గులాబీ బాస్ వరుసగా పార్టీ ఎంఎల్‌ల తో న వమా వే శ మవుతున్నారు. తాజా పరిణామాల నే పథ్యంలో పలువురు పార్టీ ఎంఎల్ఎలు, ఇరత ప్ర జా ప్రతినిధులు, ముఖ్య నేతలతో అధినేత కెసిఆర్ విడివిడిగా కలిసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చిస్తున్నారు. మంగళవారం పలువురు ఎంఎల్ఎలతో సమావేశమైన కెసిఆర్ బుధవారం ఎర్రవెల్లిలోని ఫాం హౌజ్‌లో ఎంఎల్ఎలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారు లక్ష్మారెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో పలువురు బిఆర్‌ఎస్ ఎంఎల్ఎలు పార్టీ మారడం, పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాలపై చర్చించారు. పార్టీలో ఒడిదొడుకులు సహజమేనని, ప్రజలు అన్నింటిని అర్థం చేసుకుంటారని తనని కలుస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలతో కెసిఆర్ వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిసింది. ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని వారికి సూచిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత కొనసాగుతున్న వలసలు బిఆర్‌ఎస్ పార్టీకి సంబంధించి అధినేత కెసిఆర్ విస్తృత చర్చిస్తున్నట్లు తెలిసింది. ఎవరూ ఊహించని విధంగా కొందరు ఎంఎల్ఎలు పార్టీని వీడడం పట్ల న్యాయపోరాటానికి సిద్ధమవుతూనే పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

## అలా అయితే మా కేసులూ ఎత్తివేయాలి

కేసీఆర్ కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం... : కోదండరాం

బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని కేంద్రానికి కోదండరాం విజ్ఞప్తి

మేడిగడ్డ డిజైన్ ఒకటైతే... నిర్మాణం మరోరకంగా చేశారని ఆరోపణ

విచారణ కమిటీని రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేస్తున్నారని విమర్శ



2లో.

# మత్తులో తేలాడుతున్న యువత

# యువతే టార్గెట్



ప్రజావినికిడి హైదరాబాద్ :
గంజాయి అదేవిధంగా ఇతర మత్తు పదార్థాలు విక్రయించేవారు చాలామంది విద్యార్థులను టార్గెట్ చేసి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు విద్యార్థులు గంజాయి, మాఫియా గ్యాంగ్ చేతిలో కీలుబొమ్మలాగా ఉంటున్నారు మొదట గిఫ్టుగా కొంత మత్తు పదార్థాలు ఇచ్చి వారిని దానికి బానిసలాగా ఉండే విధంగా వెరవేసి విద్యార్థులతో ఆటలాడుకుంటున్న మాఫియా ఆగడాలు ఆగట్లేదు. ఈ గంజాయి కలవాటు పడుతూ ఉన్నవారు గంజాయి రవాణా చేస్తున్న వారు కూడా చాలామంది 25 సంవత్సరాల లోపు వాళ్లే ..చాలామంది విక్రయదారులు జీవనోపాధి కొరకు మరికొందరు మాఫియా చేతిలో పడుతున్నారు. ఒకసారి రవాణా చేస్తే చాలు జీవితంలో సెటిల్ అయ్యే విధంగా విక్రయదారులు చలామణి అవుతున్నారు. పని లేకుండా ఈజీ మనితో డబ్బులు సంపాదించాలనే ఆశతో, వ్యాపారులు స్వల్ప కాలంలోనే ఆర్థికంగా అడ్డదారుల్లో ఎదుగుతున్నారు. అనైతికంగా సంపాదించిన డబ్బుతో గ్రామీణ ప్రాంతాల్లో యువత పెడ ద్రోవ పడుతూ తల్లిదండ్రులను శోకసముద్రంలో ముంచుతున్నారు . టెక్నాలజీకి తగ్గట్టుగా ఆన్లైన్ ద్వారా ఆర్డర్ ను తీసుకుంటూ కొరియర్ ద్వారా కొంత ముఠా సభ్యులు సరఫరా చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. కొకైన్ హెరాయిన్ వంటివి ఎవరికి అనుమానం రాకుండా టాబ్లెట్ రూపంలో సరఫరా చేస్తూ ఉన్నారు .అలాగే పబ్బులు రెస్టారెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ స్వేచ్ఛగా యువత గంజాయిని సేవిస్తూ విచ్చలవిడిగా తిరుగుతూ ఉన్నారు. వారు ఆ సమయంలో ఏమి చేసేది వారికి తెలియకుండానే ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరుగుతూ కొంతమంది జైలు జీవితాన్ని కొంతమంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తూ పెడ ద్రవబడుతున్నారు. ఇకనైనా మత్తు పదార్థాలు విక్రయించే విక్రయదారులను పోలీసు వారు అరికడితే మా పిల్లల భవిష్యత్తు బాగుంటుందని చాలామంది తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు

## జులై 1 నుంచే కొత్త నేర న్యాయ చట్టాలు



న్యూఢిల్లీ: జూన్ 26,ప్రజావినికిడి:
బ్రిటిష్ వలస పాలన నాటి ఐపిసి, సీఆర్‌పీసీ, ఐఈఏ చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలు జులై 1 నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి రానున్నాయి. జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లో పోలీస్ ఫిర్యాదు, ఎలక్ట్రానిక్ రూపం లోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగిన ప్రదేశాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలుగా ఇందులో ఉండనున్నాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లనవసరం లేకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసే వీలు కలుగనుంది. తద్వారా తేలికగా, వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు పోలీస్‌ల స్పందనను సులభతరం చేస్తుంది.ఏదైనా సంఘటన సమాచారాన్ని ఏ పోలీస్ స్టేషన్‌కైనా ఆన్‌లైన్‌లో తెలియజేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారంఏ వ్యక్తి అయినా పోలీస్‌స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా ఫిర్యాదు చేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీట్,స్టేట్‌మెంట్లు ఇతర డాక్యుమెంట్లు, 14 రోజుల్లోగా పొందవచ్చు. అరెస్ట్ సందర్భాల్లో బాధితుడు తమ సన్నిహితులు,బంధువులకు , ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సహాయం పొందేందుకు వీలు కలుగుతుంది. తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా సంఘటన స్థలాన్ని పరిశీలించాలి.సాక్షాలు తారుమారు కాకుండా ఉండేందుకు నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాలు సేకరించేక్రమాన్ని వీడియో చిత్రీకరించాలి. పిల్లలు, మహిళలపై నేరాల్లో బాధితులకు ప్రాథమిక చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాలి. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్థులతోపాటు 15ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజసేవ చేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి.

## అలా అయితే మా కేసులూ ఎత్తివేయాలి

### కోదండరాం



జూన్ 26,ప్రజావినికిడి హైదరాబాద్ :
పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్... ఇప్పుడు తనపై కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యమని తెలంగాణ జన సమితి చైర్మన్ కోదండరాం అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ పాలనలో తమపై నమోదైన కేసులు కూడా ఎత్తివేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. బొగ్గు గనులను వేలం వేస్తే ప్రైవేటీకరణకు దారి తీస్తుందన్నారు. బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.
మేడిగడ్డ డిజైన్ ఒకటైతే... నిర్మాణం మరో రకంగా చేశారని... దీంతో ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీఇంజినీరింగ్‌కు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారన్నారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమైందన్నారు.
ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఇప్పటికే క్యాట్ చెప్పిందన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయినట్లు చెప్పారు. నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ కూడా సక్రమంగా లేదన్నారు. నిర్వహణ లేమి కనిపించినట్లు డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని తెలిపారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుందన్నారు.తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరినట్లు కోదండరాం చెప్పారు. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విచారణ కమిషన్ వేయాలని బీఆర్ఎస్సే కోరిందని తెలిపారు. కమిషన్ వేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీ వేదికగా ఆ పార్టీయే కోరిందన్నారు. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలన్నారు. విచారణ కమిటీలను రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైఖరిని తాను ఖండిస్తున్నానన్నారు.

## రహదారుల విస్తరణకు సహకరించండి..

(మొదటి పేజీ తరువాయి)
సంగారెడ్డి నుంచి నర్సాపూర్-తూప్రాన్-గజ్వేల్-జగదేవ్‌పూర్-భువనగిరి-చౌటుప్పల్ (158.645 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారని, దాని భూ సేకరణకు అయ్యే వ్యయంలో సగ భాగాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ భాగంలో తమ వంతు పనులు వేగవంతం చేశామని తెలిపారు.
చౌటుప్పల్ నుంచి అమన్‌గల్-షాద్‌నగర్ -సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు-మహబూబాబాద్-ఇల్లెందు- కొత్తగూడెం వరకు రహదారిని (ఎన్‌హెచ్-930పీ) జాతీయ రహదారిగా ప్రకటించారని, ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. హైదరాబాద్ వాసులు భద్రాచలం వెళ్లేందుకు 40 కి.మీ. దూరం తగ్గించే ఈ రహదారిని జైశ్రీరామ్ రోడ్‌గా వరంగల్ సభలో నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు (165 కి.మీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఉన్నారు.

### కేంద్ర మంత్రి దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లిన ఇతర అంశాలు

తెలంగాణను కర్ణాటక, మహారాష్ట్రను అనుసంధానించే హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారిగా (ఎన్‌హెచ్-163) ప్రకటించడంతో భూ సేకరణ పూర్తి చేశాం. టెండర్లు పిలవడం పూర్తయిన ఎన్జీటీలో కేసు వలన పనులు ప్రారంభం కాలేదు. ఆ మార్గంలో ఉన్న మర్రి చెట్లను కేంద్ర పర్యావరణ శాఖ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌లోకేషన్ చేసేందుకు ఎన్‌హెచ్ ఏఐ అంగీకరించింది. ఈ దశలో ఎలైన్‌మెంట్ మార్చడం సాధ్యం కాదు. సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేసి ఈ మార్గం పనులు వెంటనే ప్రారంభించాలి. -సేతు బంధన్ స్కీం కింద 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలి.- జగిత్యాల-కాటారం (130 కి.మీ.), దిండి-నల్గొండ (100 కి.మీ.), భువనగిరి-చిట్యాల (44 కి.మీ), చౌటుప్పల్-సంగారెడ్డి (182 కి.మీ), మరికల్-రామసముద్రం (63 కి.మీ.), వనపర్తి-మంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడ-బీదర్ (134 కి.మీ.), కరీంనగర్-పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్-రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లి-దుద్దెడ (75 కి.మీ.), సారపాక-ఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడ-రాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేట-కొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్ల-కోరట్ల (65 కి.మీ.), భూత్పూర్-సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్-రాయపట్నం (60 కి.మీ.) మొత్తం 1617 కి.మీ.జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేయాలి.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం.. ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు



జూన్ 26,ప్రజావినికిడి హైదరాబాద్ :
కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతోందో వివరణ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని కోర్టు ముందు విన్నవించారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి న్యాయస్థానాన్ని కోరారు. కౌశిక్ రెడ్డి పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు జాప్యం జరుగుతోందో వివరణ ఇవ్వాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

## అంతరాష్ట్ర డ్రగ్ సరఫరా ముఠా గుట్టు రట్టు



జూన్ 26,ప్రజావినికిడి హైదరాబాద్ :
అంతరాష్ట్ర డ్రగ్ సరఫరా ముఠా గుట్టును ఎల్‌బినగర్ ఎస్వోటీ, చౌటుప్పల్ పోలీసులు సంయుక్తంగా రట్టు చేశారు. రెండు కార్లలో పెద్ద మొత్తంలో ఒడిస్సా నుంచి మహారాష్ట్రకు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను పంతంగి టోల్ ప్లాజా వద్ద పోలీ సులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 280 కిలోల గంజాయి, రెండు కార్లు, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అబా మచింద్ర, శివాజీ రాథోడ్, సిద్ద రామేశ్వర్ ఇంటర్ వరకు చదవుకున్నారు. ముగ్గురు డ్రైవర్లుగా పని చేస్తున్నారు. సులభంగా డబ్బులు సంపా దిం చాలని గంజాయి రవాణా చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ముగ్గురు ముఠా సభ్యులు ఈజీ మనీకి అలవాటు పడ్డారు. ఈ ముగ్గురు కామన్ ఫ్రెండ్ మహారాష్ట్రకు చెందిన అజయ్ రాథోడ్‌తో కలిసి ఈ దందాకు గతంలోనే తెరలేపారు.అదే క్రమంలో తక్కువ రేటుతో అక్కడ గంజాయి కొని దానిని అధిక మొత్తంలో విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఇదే క్రమంలో ఈజీ మనీకి వారు బాగా అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అజయ్ రాథోడ్ మిగతా ముగ్గురితో కలిసి ఒడిశాకు చెందిన గంజాయి సరఫరాదారు తేజ కాంటాక్టు అయ్యారు. వీరు గంజాయి కొనుగోలు చేసేందుకు అవసరమైన సొమ్ములు రెడీ చేసుకుని తేజ వద్ద నుంచి రూ.280 కెజిల గంజాయిని కొను గోలు చేశారు. రెండు కార్లలో నకిలీ నెంబర్ ప్లేట్‌లతో గంజాయిని ఒడిస్సా నుంచి మహారాష్ట్రకు తరలించే ప్రయత్నంలో పతంగి టోల్‌ప్లాజా వద్ద ఈ ముఠా సభ్యులు పోలీసులకు చిక్కారు. నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 27 జూన్ 2024

# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు పై పునర్ ఆలోచించాలి

## రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్




**సూర్యాపేట జూన్ 26,ప్రజావినికిడి :** రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదు అని చెబుతున్నారు. అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు. 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్నవి ఒక పది మాత్రమే సుమారు సొంత భవనాలు ఉన్నవి మిగతా అన్ని అద్దె భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి వాటన్నిటిని కూడా పరిశీలించి కొత్త భవనాలు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయలు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారు. కావున దానికి నిధులు కేటాయించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కొత్త భవనాలు ఏర్పాటు చేయాలి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ పట్టణ గౌరవ సలహాదారుడు మండాది గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు అయితే గాని మల్లయ్య గౌడు ఆకుల మారయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి గిరీశం పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్ పట్టేటీ కిరణ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య కిషోర్ కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం

## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేందర్ మాదిగ, రాజేందర్ మాదిగ



**జూన్ 26,ప్రజావినికిడి** హైదరాబాద్ : ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బూరుగుల నాగేందర్ మాదిగ, తక్కెళ్ళపల్లి రాజేంద్ర మాదిగలు అన్నారు .బుధవారం హైదరాబాదులో జులై 7న లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మాదిగ అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగల ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం జరిగిన పోరాటం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 30 ఏళ్ల పోరాటంలో సురేందర్ , భారతి , ప్రకాష్ ,జీవా, మహేష్, ప్రభాకర్, రవి వంటి ఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఆత్మగౌరవ పోరాటానికి మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా ఆ అమరవీరుల త్యాగాలను స్మరించుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారు సుంచు లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు అంకగళ్లకరుణాకర్, పెద్దింటి శ్రీనివాస్, దుబ్బ నాగేష్, చుక్క అశోక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లెపాక కుమార్, నాయకులు బొల్లి రాజన్న, సూగురి శ్రీనివాస్, కంబాలపల్లి రాములు, ఒగ్గు సోమన్న, మీసాల లింగయ్య, కనుకు రవి ,బోట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**జూన్ 26, ప్రజావినికిడి** హైదరాబాద్ : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన కుటుంబ సభ్యులతో కలిసి న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ భగవానుని 'విరాట్ స్వరూప్' విగ్రహాన్ని దత్తత్రేయ ప్రధానికి బహూకరించారు. వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. హర్యానా చరిత్ర, సామాజిక- సాంస్కృతిక వారసత్వం, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై ప్రధాని మోడీతో గవర్నర్ దత్తాత్రేయ చర్చించారు.గవర్నర్ సతీమణి బండారు వసంత, ఆమె కుమార్తె బండారు విజయలక్ష్మి, అల్లుడు డాక్టర్ బి.జిగ్నేష్ రెడ్డి, బండారు శివ శంకర్, దత్రాత్రేయ మనవరాళ్లు యశోధర రెడ్డి, వేదాంషి రెడ్డి కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మిస్ యశోధర మిస్ వేదాన్ని కూడా ప్రధాని కోసం హిందీలో రెండు పాటలు పాడారు. ఈ పాటలు %-% 'మాం సే జ్యాదా మాత్రభూమి కో జిసనే మాన్ దియా, ఖుద్ కా జీవన్ భీ జైసనే" దిల్ పే హాథ రఖ్ కే యే కసమ్ లే హమ్ సభీ, న జుకేగా దేశ్ అపనా న జుకేంగే హమ్ కభీ!"లకు ముగ్ధులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారిని అభినందించి ఆశీర్వదించారు.

# 15 క్వింటాళ్లకు పైగా నిషేధిత గంజాయి దహనం



**జూన్ 26,ప్రజావినికిడి** హైదరాబాద్ : భారీ ఎత్తున నిషేధిత గంజాయిని దహనం చేసినట్లు డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్, సికింద్రాబాద్ రైల్వే ఎస్పి చందనా దీప్తి తెలిపారు. 2021 నుంచి 2023 మధ్య కాలంలో వివిధ రైల్వేస్టేషన్లలో పట్టుబడిన గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండల, తొక్కాపురంలో రొమా కంపెనీలో దహనం చేశామని బుధవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. విడతల వారీగా సికిందరాబాద్, వరంగల్, కాచిగూడ, కాజీపేట, నిజామాబాద్, నల్లగొండ, హైదరాబాద్, వికారాబాద్, రైల్వేస్టేషన్ల పరిధిలో 15 క్వింటాళ్ల 75 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారని అన్నారు.ఆ గంజాయి మొత్తాన్ని తూకం వేసి పంచనామా నిర్వహించిన అనంతరం దహనం చేశామని తెలిపారు. వివిధ రైల్వే పోలీస్ స్టేషన్ల పరిధిలో 52 గంజాయి కేసులు నమోదయ్యాయని తెలిపారు. వివిధ సందర్భాల్లో పట్టుబడిన నిందితుల వద్ద నుంచి సీజ్ చేశామని తెలిపారు. వీటి విలువ నాలుగు కోట్లు రూపాయలు ఉంటుందని తెలిపారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నిషేధిత గంజాయిని దశల వారీగా విభజించి దహనం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏసిపిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారని తెలిపారు.

# రైతు భరోసాకు పదెకరాలు పరిమితి పెట్టండి

## ఆదాయ పన్ను కట్టేవారికీ పెట్టుబడి సాయం ఇవ్వండి

## మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్‌లో రైతుల సూచన



**జూన్ 26,ప్రజావినికిడి** హైదరాబాద్ : రైతు భరోసా పథకానికి పరిమితులు విధించాలని.. గతంలో మాదిరి అందరికీ కాకుండా, పదెకరాల వరకు భూములున్న రైతులకే పెట్టుబడి సాయం అందించాలని రైతులు పేర్కొన్నారు. కొందరు రైతులు మాత్రం ఐదెకరాల వరకు పరిమితి పెట్టినా మంచిదేనని అన్నారు. చాలా మంది రైతులు సాగులో ఉన్న భూమికి, సాగుచేసే వారికే పెట్టుబడి సాయం అందించాలని కోరారు. ఆదాయ పన్ను చెల్లించే రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కోరారు.విదేశాలకు వెళ్లే తమ పిల్లల విద్యా రుణాల కోసం బ్యాంకులకు ఆదాయ పన్ను స్టేట్‌మెంట్లు చూపించాల్సి వస్తుందని.. కాబట్టి ఆదాయ పన్ను చెల్లించేవారికి కూడా రైతుభరోసా ఇవ్వాలని సూచించారు. ప్రతీ వారం నిర్వహించే 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు 'రైతు భరోసా'పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములు వంటి వాటికి రైతు భరోసాను నిలిపివేయాలని కోరారు.సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిన నేపథ్యంలో.. చాలా మంది రైతులు దొడ్డు రకం వరికి కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో దొడ్డు వరి సాగు చేసేవారే ఎక్కువని, వారికీ బోనస్ ఇస్తేనే గిట్టుబాటు ధర లభిస్తుందని పేర్కొన్నారు. సన్న రకాలకు ఎటూ డిమాండ్ ఉంటుందని.. మార్కెట్లోనూ మద్దతు ధర కంటే ఎక్కువగా రేటు పలుకుతుందని వివరించారు. ఇక సీజన్ సమయంలో పంటల సాగుకు అవసరమైన కూలీల కొరత ఉంటుందని.. దొరికినా ఖర్చు ఎక్కువ అవుతుందని అనేక మంది రైతులు వాపోయారు. అందువల్ల వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు ఐదేళ్లుగా వ్యవసాయ యంత్రాల సరఫరా నిలిచిపోయిందని, దాంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

# స్పీకర్ మాకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు: జగదీశ్ రెడ్డి



**జూన్ 26,ప్రజావినికిడి** హైదరాబాద్ : పార్టీలకు అతీతంగా ఉంటామని చెప్పిన శాసనసభాపతి ప్రసాద్ కుమార్‌పై ఏం ఒత్తిళ్లు ఉన్నాయో చెప్పాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ జి.జగదీశ్ రెడ్డి అడిగారు. తమ పార్టీ బి.ఫాం పైన గెలిచిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్‌లు కాంగ్రెస్‌లో చేరడం చట్టవ్యతిరేకమైన పని, పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఇద్దరి సభ్యత్వం రద్దు కావాల్సి ఉన్నదని పేర్కొన్నారు. పార్టీ మారిన బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్‌లపై అనర్హత పిటిషన్ ఇచ్చేందుకు మంగళవారం నుంచి ప్రయత్నిస్తున్నామని అన్నారు. కానీ సభాపతి అపాయింట్‌మెంట్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. కనీసం ఆయన నుంచి స్పందన కరువైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సభాపతి స్పందించకపోవడంతో ఇ మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా అనర్హతా పిటిషన్‌ను ఆయనకు పంపామని చెప్పారు. శాసనసభాపతితో పాటు శాసనసభ కార్యదర్శికి కూడా పంపినట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు. స్పీకర్ చర్యల ఆధారంగా తమ తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చట్టప్రకారంగా, న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలు ఉపయోగించుకుంటామని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ చట్ట వ్యతిరేకంగా కాంగ్రెస్‌లో చేరారని ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఇద్దరి సభ్యత్వాలు రద్దు కావాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కోరారు. ఫిరాయింపుల చట్టానికి మరింత పదును పెడతామని లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. మేనిఫెస్టో చూసి ఓట్లేసిన ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ నేతలకు మాట్లాడే అర్హత లేదని ఆక్షేపించారు. ఫిరాయింపులు తగవని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి బహిరంగంగానే మాట్లాడారని జగదీశ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన చేష్టలతో పార్టీని బద్నాం చేస్తున్నారని చెప్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాడు ఎవరినీ చేర్చుకోలేదని చట్ట ప్రకారం వారు విలీనం అయ్యారని జగదీశ్ రెడ్డి తెలిపారు. నాడు చట్ట ప్రకారం జరిగిందో లేదో అప్పటి సభాపతి పోచారం స్పందించాలని కోరారు. సిఎం రేవంత్ రెడ్డి లాగా కెసిఆర్ ఇళ్లకు వెళ్లి కండువా కప్పలేదని అన్నారు.

# రాష్ట్రానికి నిధులు రాబట్టడమే లక్ష్యం

## రహదారుల ప్రాజెక్టులపై గడ్కరీతో చర్చించా..

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, **జూన్ 26,ప్రజావినికిడి :** కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను సాధించడమే తమ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.అందుకోసమే వరుసగా కేంద్ర మంత్రులను కలుస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ రహదారుల ప్రాజెక్టుల విషయమై దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జాతీయ రహదారులకు సంబంధించి గత అయిదేళ్లలో తెలంగాణకు అతి తక్కువ నిధులు వచ్చాయి. భూసేకరణ, ఇతర అంశాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దాంతో పనులు ఆగిపోయాయి. 2016లో ప్రకటించిన రీజినల్ రింగ్‌రోడ్డును మరిచిపోతే మా ప్రభుత్వం వచ్చిన తరువాత కదలిక తీసుకొచ్చాం.యుటిలిటీ ఛార్జీలను భరిస్తామని చెప్పాం. కేంద్రమంత్రి గడ్కరీ స్పందించి తామే భరిస్తామని భరోసా ఇచ్చారు. 50-50 షేరింగ్‌లో భూసకరణ ప్రారంభించాలని తాజా సమావేశంలో నిర్ణయించామని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరమైన 6 లేన్ గురించి కూడా చర్చించాం. రెండేళ్లలోపే విజయవాడ-హైదరాబాద్ మార్గాన్ని రూ.4వేల కోట్ల బ్జడెట్‌తో పూర్తి చేయనున్నామని, ఏపీ విభజన చట్టం ప్రకారం గ్రీన్‌ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడిరచారు. అన్ని వినతులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణకు రావాల్సిన నిధులన్నీ సాధించడమే మా లక్ష్యం. జవాబుదారీతనంగా పని చేయడం మాకు తెలుసు కాబట్టే ఇంత మంది మంత్రులం దిల్లీకి వచ్చి మాట్లాడుతున్నాం. ఉప్పల్-ఘట్‌కేసర్ రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో వాటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని కోమటిరెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యే కే.పి.వివేకానంద కి బ్లాక్ బెల్ట్ ,గ్రాండ్ మాస్టర్ చ్యూ చూ సూట్ మెమోరియల్ సేవా అవార్డు పురస్కారం..






ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద కి స్పాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా వారు బ్లాక్ బెల్ట్ , గ్రాండ్ మాస్టర్ చ్యూ చూ సూట్ మెమోరియల్ సేవా అవార్డుతో గౌరవించి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనని స్పాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా వారు బ్లాక్ బెల్ట్ , గ్రాండ్ మాస్టర్ చ్యూ చూ సూట్ మెమోరియల్ సేవా అవార్డుతో సన్మానించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అలాగే కారాటే సాధన ఆత్మ సంరక్షణ తో బాటు ఆరోగ్యవంతమైన, ధృఢమైన శరీరం కలుగుతుందని, ఆరోగ్యవంతమైన శరీరం మనకు మంచి ఆలోచనలు కలిగిస్తాయని, అందువలన నేటి యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాలనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ సలీమ్ జావీద్ బైగ్, మాస్టర్లు మీర్జా రషీద్ బైగ్,ఖాజా పశ, షోయబ్ బైగ్, ఎం.డి.బషీర్, సమీర్ బైగ్,బి.ఆర్.ఎస్.పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రామి రెడ్డి, రుద్రా అశోక్,పుప్పాల భాస్కర్,సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు,మక్సూద్ భాయ్,ఇబ్రహీం ఖాన్, ఫిరోజ్,సిద్ధికి, మొయిజ్ భాయ్, మహమ్మద్ యూసఫ్, గుబ్బల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కేటీఆర్ పరామర్శ...




ప్రజా వినికిడి, (కుత్బుల్లాపూర్):
చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి మరణంతో విషాదంలో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. అల్వాల్ లోని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాసానికి చేరుకొని రూపదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద,పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంబీపూర్ లోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ వచ్చారు.వారి తో పాటు ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్,పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సప్తమి వార్షికోత్సవం లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త



ప్రజావినికిడి నాగోల్ :
జై పూరి కాలనీ నాగోల్ లో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ శివ పంచయతన కాశీ విశ్వేశ్వరాలయం సప్తమ వార్షకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపీ సి సిప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ శివుని దీవెనలతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల సాయి తేజ, ఉప్పల సాయి కిరణ్ గారు,రాజీ రెడ్డి చిరంజీవి,జై పూర్ కాలనీ అధ్యకుడు యాదగిరి,రమేశ్, మాధవి, మమత,ప్రసన్న,మీన తదితరులు పాల్గొన్నారు.



## బౌరంపేట్ లోని 19వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి భౌరంపేట్ 19వ వార్డులోని టేక్ మహీంద్రా రోడ్డులో రూ.28 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు మరియు రూ.26 లక్షల వ్యయంతో బి.టీ. రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మా రావు మరియు స్థానిక కౌన్సిలర్ వనితా బుచ్చిరెడ్డి తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్, ధర్మారెడ్డి,మున్సిపల్ విస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు రాం కుమార్,నరసింహ రెడ్డి, మాదాస్ నవీన్, సత్యనారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి,శ్రీనివాస్ రావు, రాజీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మని, సోమయాజులు, ప్రభాకర్,అల్క,జీవన్ రెడ్డి,బాల్ రెడ్డి, ప్రభాకర్, స్థానికులు,కాలనీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే,కూన శ్రీశైలం గౌడ్ ని వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే, ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ ప్రశాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్ ఐలయ్య , తదితరులు ఉన్నారు.

## బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేలు కలిసిన లబ్ధిదారులు



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): పేదవాడి ఆత్మగౌరవం సొంత ఇల్లు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక రెండు పడకల గదుల ఇండ్లు : ఎమ్మెల్యే కే.పి.వివేకానంద..ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ని తన నివాస కార్యాలయంలోబాచుపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో ఉన్న మంచి నీరు, విద్యుత్,డ్రైనేజీ, దొంగల సమస్యల పరిష్కారం కొరకు లబ్ధిదారులు కలిశారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ సమస్య గురుంచి కూడా ఆయనకు వివరించారు.దీనిపై శాసనసభ్యులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏం అశోక్ కుమార్, మద్దెల సత్యనారాయణ, కిషన్,డేవిడ్,చాంగ్లెర్ ప్రశాంత్ మోహన్,దుర్గ ప్రసాద్, జయ రాజు, అశోక్ రావు,శ్యామ్, ఝాన్సీ,సుజిత బేగం, సత్యవతి, లక్ష్మణ్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ......
## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 డివిజన్ సూరారం కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండవ శివకుమార్ జన్మదిన వేడుకలలో పాల్గొని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తను ఎల్లప్పుడూ, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో జగ్గన్న అభిమాన సంఘ అధ్యక్షుడు అందే లోవ కుమార్,125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,మల్లంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంశీ, మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అన్వర్,పవన్, మలింగ,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కేంద్రం నుంచి వచ్చిన రూ.1000 కోట్లు ఏమయ్యాయి?

- అధికారులను ప్రశ్నించిన పవన్ కల్యాణ్
- స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్‌పై డిప్యూటీ సీఎం సమీక్ష
- కార్పోరేషన్ పనితీరుపై పవర్ పాయింట్
- ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు



**అమరావతి జూన్ 26,ప్రజావినికిడి :**
గడిచిన ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1,066 కోట్లు ఏమయ్యాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఆయన బుధవారం స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులు, ఇంజినీర్లు హాజరయ్యారు. కార్పోరేషన్ పనితీరుపై ఉపముఖ్యమంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం, ఆయన స్వచ్ఛాంధ్రకు కేంద్రం నుంచి వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలపై ఆరా తీశారు. అయిదేళ్ళలో కేంద్రం నుంచి వెయ్యి కోట్లకు పైగా వచ్చినట్లు గుర్తించారు. ఈ నిధులు ఎక్కడకు పోయాయని అధికారులను ప్రశ్నించారు. అయితే నాటి ప్రభుత్వంలోని ఆర్థిక శాఖ కేంద్రం నుంచి వచ్చిన నిధులను స్వచ్ఛాంధ్రకు విడుదల చేయలేదని అధికారులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారుఈ నెల 29న కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఈ నెల 29న తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి రానున్నారు. వారాహి దీక్షలో ఉన్న పవన్.. కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టాక తొలిసారి కొండగట్టుకు వస్తున్న పవన్ కల్యాణ్ కు జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ వారాహి దీక్షలో ఉన్న విషయం తెలిసిందే. 11 రోజుల పాటు కొనసాగనున్న ఈ దీక్షలో భాగంగా పవన్ కేవలం పండ్లు, పాలు మాత్రమే ఆహారంగా స్వీకరిస్తున్నారు.

# పిన్నెల్లి అరెస్ట్

- ఈవీఎం ధ్వంసం, పలువురిపై దాడి కేసులో
- అరెస్ట్ చేసిన పోలీసులు
- ఎస్పీ కార్యాలయానికి పిన్నెల్లి తరలింపు
- అంతకుముందు నాలుగు బెయిల్ పిటిషన్లు
- కొట్టేసిన హైకోర్టు



**అమరావతి జూన్ 26,ప్రజావినికిడి :**
మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఈవీఎం ధ్వంసం, పలువురిపై దాడి కేసులో ఏపీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. పిన్నెల్లిని పోలీసులు ఎస్పీ కార్యాలయానికి తరలించారు. అక్కడి నుంచి మాచర్ల కోర్టుకు తరలించే అవకాశముంది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. అంతకుముందు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. పిన్నెల్లిపై ఈవీఎం ధ్వంసం సహా మరో మూడు కేసులు నమోదయ్యాయి. ఈ నాలుగు కేసులలో ఆయన ఇప్పటి వరకు మధ్యంతర ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. కానీ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసిన ధర్మాసనం నాలుగు ముందస్తు బెయిల్ పిటిషన్లనూ తిరస్కరించింది. ఎన్నికల పోలింగ్ రోజు పాల్వాయిగేటు పోలింగ్ బూత్‌లో పిన్నెల్లి ఈవీఎంను బద్దలు కొట్టడంతో పాటు అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ శేషగిరిరావుపై దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై ప్రశ్నించిన ఓ మహిళను దుర్భాషలాడారు. పోలింగ్ మరుసటిరోజు పిన్నెల్లి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అనుచరులతో కలిసి కారంపూడిలో అరాచకం సృష్టించారు. సీఐపై దాడి చేసి గాయపరిచారు. వీటన్నింటిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ కోసం నాలుగు పిటిషన్లు దాఖలు చేశారు. జూన్ 20న హైకోర్టులో వాదనలు ముగియగా... నేడు తీర్పు వెలువరించింది. పోలీసుల తరఫున స్పెషల్ కౌన్సిల్‌గా న్యాయవాది అశ్విన్ కుమార్ వాదనలు వినిపించారు. ఫిర్యాదుదారు నంబూరి శేషగిరిరావు తరఫున న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు.

# సింపుల్ గవర్నమెంట్

## ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం


- అధికారులు ఫిజికల్ వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలి
- కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- రాష్ట్రంలో పేదరిక నిర్మూళనకు కుప్పం నుండే శ్రీకారం : సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి జూన్ 26,ప్రజావినికిడి :**

పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం, మండలం, నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తామన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంబోతుందని సీఎం అన్నారు. అధికారులు ఫిజికల్ వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పానన్నారు. అధికారుల కూడా ఫాస్ట్ గా రియాక్ట్ అవ్వాలి, ఎఫెక్టివ్ గా కార్యక్రమాలు ఉండాలని సీఎం సూచించారు. కుప్పం అతిధి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు.

కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు: సీఎం చంద్రబాబు

రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. సమీక్షంలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ%ా% కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదన్నారు. రాజకీయ ప్రోద్భలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయాలన్నారు. రౌడీయిజం చేసే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారన్నారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని



పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. తనపైన హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు తనపై ఒక్క కేసు కూడా లేదు. కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకంగా పెట్టారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డానన్నారు. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

కుప్పం నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురు తున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండన్నారు. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తామన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రాణాలిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. ప్రతి డిపార్ట్ మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి


## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన ఏపీ బీజేపీ ఎంపీలు



**జూన్ 26,ప్రజావినికిడి :**
విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఏపీ బీజేపీ ఎంపీలు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కలిశారు. బుధవారం ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో వారు కేంద్రమంత్రిని కలిశారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. వారి విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారు.
ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్‌ను లాభాలబాట పట్టించే అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. బీజేపీ ఎంపీల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కుమారస్వామి మరోసారి సమావేశమవుదామని తెలిపారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తదితరులు ఉన్నారు.

# వైసీపీ కార్యాలయాల కూల్చివేతలపై ఏపీ హైకోర్టు స్టేటస్ కో

**అమరావతి జూన్ 26,ప్రజావినికిడి :**
ఏపీలో వైసీపీ కార్యాలయాల అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా ఉంది. వైసీపీ తమ కార్యాలయాలను అనుమతులు లేకుండా నిర్మించిందంటూ టీడీపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని కూడా అధికారులు ఇటీవల కూల్చివేశారు. అలాగే వివిధ జిల్లాలలో ఉన్న వైసీపీ కార్యాలయాలకు నోటీసులు అందించారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీకి ఏపీ హైకోర్టు కాస్త ఊరట ఇచ్చింది. వైసీపీ కార్యాలయాల కూల్చివేతలపై ఏపీ హైకోర్టు స్టేటస్ కో విధించింది. రేపటి వరకూ ( జూన్27) యథాతథస్థితిని కొనసాగించాలని ఆదేశించింది. వైసీపీ కార్యాలయాలను కూల్చివేయటం, నోటీసులపై వైసీపీ హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ జరిపిన ఏపీ హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశం మీద కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వైసీపీ నేతలు అనుమతులు




తీసుకోకుండా, అక్రమంగా కార్యాలయాలను నిర్మిస్తున్నారంటూ ప్రభుత్వ అధికారులు పలుచోట్ల వైసీపీ కార్యాలయాలకు నోటీసులు అంటించారు. నిర్మాణాలపై వివరణలు ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. దీనిపై అధికార టీడీపీ, విపక్ష వైసీపీ నేతల మధ్య సోషల్ మీడియాలో పెద్ద యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. వైసీపీ కార్యాలయాలను అక్రమంగా కూల్చివేస్తున్నారని.. పలుచోట్ల నోటీసులు జారీ చేశారంటూ పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 10 జిల్లా కార్యాలయాలకు సంబంధించిన కూల్చివేతలు, నోటీసుల గురించి కోర్టుకు తెలియజేశారు. ఈ పిటిషన్ మీద బుధవారం ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అక్రమంగా వైసీపీ కార్యాలయాలను కూల్చివేస్తోందని పిటిషనర్ తరుఫు లాయర్ వాదించారు. అయితే ఇప్పటికిప్పుడు వైసీపీ కార్యాలయాలను కూల్చడం లేదని.. అనుమతులు లేకపోవటంతో నోటీసులు మాత్రమే ఇచ్చినట్లు ప్రభుత్వం తరుఫు లాయర్ వాదించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. గురువారం వరకూ ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ స్టేటస్ కో విధించింది. అనంతరం విచారణను జూన్ 27కు వాయిదా వేసింది.

# కాంగ్రెస్ ఇకనైనా కుటిలరాజకీయాలు మానాలి

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



**జూన్ 26,ప్రజావినికిడి హైదరాబాద్ :**
కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కుటిల రాజకీయాలు, చీకటి ఒప్పందాలు వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సూచించారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై అర్థవంతంగా చర్చకు సహకరించి పరిష్కారమార్గాలు సూచించాలని ఒక ప్రకటనలో కోరారు. దేశాన్ని అస్థిరపరిచి, బలహీనపరిచేందుకు విదేశీ శక్తుల పాత్ర ఉందనే సాకుతో అధికారాన్ని నిలుపుకునేందుకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని గుర్తుచేశారు. 'ఆ చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు. ఎమర్జెన్సీపాలన దేశానికి ఓ మాయని మచ్చ.ప్రజల గొంతునొక్కి కాంగ్రెస్ చేసిన అరాచకాలు, అధికార దాహానికి ఎమర్జెన్సీ నిదర్శనం' అని మండిపడ్డారు. అధికారం కోసం ఇందిరాగాంధీని మించి ఆమె మనవడు రాహుల్‌గాంధీ దురాలోచన చేస్తున్నారని ఆరోపించారు. వివిధ దేశాల్లో పర్యటిస్తూ 'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది' అనే ముసుగులో రాహుల్ పాశ్చాత్య దేశాల జోక్యాన్ని నిస్సిగ్గుగా కోరుతూ దేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు యత్నించారని ధ్వజమెత్తారు. గతంలో ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చేందుకు 99 సార్లు 356 ఆర్టికల్‌ను దుర్వినియోగం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దేనని దుయ్యబట్టారు.



# మాస్ మ్యూజిక్ జాతర..

## రామ్ డబుల్ ఇస్మార్ట్ స్టన్నింగ్ లుక్

పూరీ జగన్నాథ్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత పూరీ నుంచి వస్తోన్న చిత్రం డబుల్ ఇస్మార్ట్ ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తోన్న ఈ చిత్రంలో టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ చాలా రోజుల తర్వాత స్టన్నింగ్ అప్‌డేట్ అందించింది పూరీ టీం. ఈ సారి మాస్ మ్యూజిక్ జాతర ఉండబోతుంది.. వేచి ఉండండి.. అంటూ డబుల్ ఇస్మార్ట్ గెటప్‌లో స్టైలిష్‌గా నడుచుకుంటూ వెళ్తున్న రామ్ లుక్‌ను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఇస్మార్ట్ శంకర్‌కు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ సీక్వెల్‌కు మరోసారి అదిరిపోయే బీజీఎంను రెడీ చేసినట్టు ఇప్పటివరకు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ పూరీ టీం ఇప్పటికే శక్తిమంతమైన త్రిశూలంతో డిజైన్ చేసిన పోస్టర్‌తో రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని, భుజంపై గన్ పెట్టుకొని ధమ్కీ ఇస్తున్నట్టుగా ఉన్న లుక్ సినిమాపై ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ అంటూ రిలీజ్ చేసిన టీజర్ నెట్టింటిని షేక్ చేస్తోంది. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.



# వెబ్ సిరీస్‌లో 'యక్షిణి'గా వేదిక

ముని, బాణం, కాంచన 3 వంటి హిట్ చిత్రాలతో వేదిక తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'బాహుబలి' మేకర్స్ నుంచి వచ్చిన సోషియో ఫాంటసీ వెబ్ సిరీస్ 'యక్షిణి'లో టైటిల్ పాత్రలో నటించింది నటి వేదిక.ఇందులో ఆమె నటనకు మంచి స్పందన వస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'యక్షిణి' వెబ్ సిరీస్ మంచి ఆదరణను రాబట్టుకోవడంతో పాటు, ఆమె పాత్రకు మంచి పేరు వస్తుండటంతో.. మరోసారి ఆమె పేరు టాలీవుడ్‌లో బాగా వినబడుతోంది. బాహుబలి మేకర్లైన శోభు యార్లగడ్డ, ఆర్కా మీడియా అధినేత ప్రసాద్ దేవినేని నిర్మించిన ప్రాజెక్ట్ 'యక్షిణి'. ఈ వెబ్ సిరీస్‌తో మరోసారి వేదిక తన నట విశ్వరూపాన్ని చూపించారు. అర్జున ఫల్గుణ, జోహార్, కోటబొమ్మాలి పీఎస్ వంటి చిత్రాలను తీసిన తేజ మర్ని 'యక్షిణి'ని తెరకెక్కించారు. ఇది వరకు వచ్చిన సోషియో ఫాంటసీ చిత్రాలకు భిన్నంగా ఈ వెబ్ సిరీస్ ఉండబోతోంది. యక్షిణి టీజర్, ట్రైలర్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ యక్షిణి జూన్ 14 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ వెబ్ సిరీస్ అందుబాటులో ఉంది. ఇప్పటికే ఈ వెబ్ సిరీస్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. అందరినీ ఆకట్టుకుంటోన్న ఈ యక్షిణి ఇప్పుడు హాట్ స్టార్‌లో ట్రెండ్ అవుతోంది. ఇకపోతే ఈ సిరీస్, అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించబడింది. సిరీస్ కథ ఆధునిక రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మరియు థ్రిల్లర్‌గా ఉండేలా రూపొందించారు. ఈ వెబ్ సిరీస్ స్టోరీ లైన్ లో శ్రీకృష్ణ బాగవణుడికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన పాయింట్ కూడా ఉంటుందట. శాపగ్రస్తురాలైన మాయ అనే యువతి కాపాడటం కోసం కృష్ణుడు చేసే యుద్ధం, ఆమెకు విముక్తి కలిగించే కథతో ఈ సిరీస్ రూపొందిందని తెలుస్తోంది.

# మకాం మార్చేస్తున్న బేబమ్మ!



ఉప్పెన సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న కృతి శెట్టి ఆ సినిమాలో బేబమ్మ పాత్రతో తెలుగు ఆడియన్స్ కు దగ్గరైంది. తొలి సినిమాతోనే 100 కోట్ల క్లబ్ లోకి చేరి వావ్ అనిపించిన అమ్మడు ఆ తర్వాత దాదాపు ఏడు ఎనిమిది సినిమాల దాకా చేసింది.కానీ ఆ సినిమాలేవి అమ్మడికి లక్ తీసుకు రాలేదు. పైగా అమ్మడికి వరుస ఫ్లాపుల వల్ల ఆమెకు ఉప్పెనతో వచ్చిన పాపులారిటీ కూడా తగ్గిపోయింది.ఈమధ్యనే కృతి శెట్టి మనమే సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాతో కమర్షియల్ గా ఓకే అనిపించుకున్నా కృతికి పెద్దగా కలిసి రాలేదు. తెలుగులో మనమే తర్వాత మరో ఛాన్స్ కూడా లేదు. అందుకే కృతి శెట్టి తన పూర్తి ఫోకస్ తమిళ పరిశ్రమ మీద పెట్టాలని అనుకుంటుంది. ఆల్రెడీ అమ్మడు అక్కడ రెండు సినిమాల్లో నటిస్తుంది. ఆ రెండు కూడా సెట్స్ మీద ఉన్నాయి. తెలుగులో ఎలాగు పెద్దగా ఛాన్సులు లేవని భావిస్తున్న అమ్మడు కెరీర్ అంతా కూడా అగమ్యగోచరంగా మారింది. అందుకే కోలీవుడ్ మీద దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యింది. అదీగాక అమ్మడు మలయాళంలో కూడా ఒక సినిమా చేస్తుంది కాబట్టి ఆమె అక్కడ అవకాశాలు వచ్చినా సరే చేయాలని అనుకుంటుంది. మొత్తంగా కృతి శెట్టి తొలి సిన్మా రిలీజ్ అయిన టైం లో పెద్ద స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకోగా అమ్మడు మాత్రం ఇలా వచ్చి అలా వెళ్లినట్టుగా కెరీర్ మారిపోయింది.

# ఆ ప్రశంసల్ని ఎప్పటికీ మర్చిపోలేను



'ప్రేక్షకుల ప్రేమను పొందడం టాలీవుడ్ నుంచే మొదలైంది' అని అంటోంది కథానాయిక రాశీ ఖన్నా. 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైందీ భామ. తాజాగా ఈ సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టి విజయవంతంగా పదేళ్లను పూర్తిచేసుకుంది రాశి. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ...'తెలుగు పరిశ్రమలో పదేళ్లను పూర్తి చేసుకున్నానంటే నమ్మలేకపోతున్నా. నా తొలి తెలుగు సినిమా సమయంలో భాష రాదు. ఇక్కడి సంస్కృతి తెలియదు.కానీ, అభిమానులు వారి ఇంటి మనిషిలా సొంతం చేసుకున్నారు. నా ప్రతిభను నిరూపించుకోవడానికి దర్శకులు అవకాశాలు ఇస్తూనే ఉన్నారు. నా నైపుణ్యాలను నమ్మి నా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. 'ఊహలు గుసగుసలాడే' చిత్రం చేస్తున్నప్పుడు చాలా భయపడ్డా. కొన్నేళ్ల తర్వాత నటిగా ఇంత కంఫర్ట్ ఇచ్చింది ఆ సినిమానే కదా అనుకున్నా. ఇన్నేళ్లైనా ఆ చిత్రం విడుదలైంది నిన్నే అన్నట్టు అనిపిస్తోంది. ఆ సినిమాలోని నా నటనకు వచ్చిన ప్రశంసల్ని ఎప్పటికీ మర్చిపోలేను. దానికి ఎప్పుడూ నా మనసులో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది' అంటూ చెప్పుకొచ్చింది. తెలుగు ప్రేక్షకులు తనపై కురిపించిన ప్రేమ వెలకట్టలేనిదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం 'తెలుసు కదా' అనే చిత్రంతో బిజీగా ఉంది రాశి.

# సరికొత్త కంటెంట్‌తో డార్లింగ్

సరికొత్త కంటెంట్‌తో డార్లింగ్ఈ సంవత్సరం ప్రారంభంలో పాన్ ఇండియా సెన్సేషన్ 'హను-మాన్' అందించిన బ్లాక్‌బస్టర్ ప్రొడక్షన్ హౌస్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ తాజాగా ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో 'డార్లింగ్' అనే రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌తో వస్తోంది. నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్విన్ రామ్ రైటర్, డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ మూవీని థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు అనౌన్స్ చేశారు. రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీతో మరో బ్లాక్‌బస్టర్‌ని స్కోర్ చేయడంపై మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ప్రస్తుత ట్రెండ్‌లో మోస్ట్ రిలేటేబుల్ కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ చిత్రం రెడీగా ఉందని చిత్ర బృందం తెలిపింది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈచిత్రానికి రచన- దర్శకత్వం: అశ్విన్ రామ్, సంగీతం: వివేక్ సాగర్, డీవోపీ: నరేష్ రామదురై, ఎడిటర్: ప్రదీప్ ఇ రాఘవ, డైలాగ్స్: హేమంత్, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సీతారామ్ వై, లిరిక్స్: కాసర్ల శ్యామ్, కొరియోగ్రాఫర్: విజయ పోలాకి, ఈశ్వర్ పెంటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ : ప్రకాష్ రెడ్డి పన్నాల, వంశీ సంగెం, లైన్ ప్రొడ్యూసర్: మంచి వెంకట్.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613